క్లుప్తంగా

కేంద్రంలో బీజేపీది రాజ్యాంగ వ్యతిరేక పాలన



నిజామాబాద్‌నాగారం: కేంద్రంలోని బీజేపీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన సాగిస్తుందని, ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. సుమారు 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్‌రెడ్డినే ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు రవీంద్రనాథ్‌సూరి, హుస్సేన్, రామోహన్‌రావు, నారాయణ, సుదర్శన్‌రావు, హనుమండ్లు, రాధాకిషన్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



ఖలీల్‌వాడి: బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, ఎన్డీఏ శక్తులను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రాలను సోమవారం నగరంలో పార్టీ నగర కమిటీ కార్యదర్శి సుధాకర్ ఆవిష్కరించారు. నాయకులు గణేష్, సంధ్యారాణి, కల్పన, విఠల్, లింగం, మోహన్, లలిత, అమూల్య, మౌనిక, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెన్షన్లు చెల్లించాలి



సుభాష్‌నగర్: ఉమ్మడి జిల్లాలోని 17 వ్యవసాయ మార్కెట్ కమిటీల్లోగల పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న పెన్షన్లు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బన్సీలాల్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న చెక్కులన్నింటికి ఆమోదం తెలపాలని, గతంలో మాదిరిగానే ప్రతినెలా పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని ఆయన కోరారు. నాయకులు రాజేందర్, గంగాధర్, ప్రసాద్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



జక్రాన్‌పల్లి/సిరికొండ: జక్రాన్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీనివాస్, జక్కం బాల్‌కిషన్, గంగారెడ్డి, హరీష్, అంకం ప్రకాశ్, చిట్ల శ్యామ్, దావుల సంతోష్, వసంత్‌రెడ్డి, మునిపల్లి సాయరెడ్డి, వసంత్‌రావు, లక్ష్మణ్, వినోద్ ఉన్నారు. అలాగే సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. భాస్కర్‌రెడ్డి, రవి, గౌస్, శ్రీధర్, జగన్, చంద్రగౌడ్, బుచ్చన్న పాల్గొన్నారు.



కేంద్రంలో కాంగ్రెస్ వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు



ఇందల్వాయి: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, అన్సన్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో కూడా అధికారంలోకి తేవాలని, అందుకు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్, బీజేపీలు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నాయకులు నవీన్‌గౌడ్, సుధాకర్, కార్సం మోహన్, వెంకట్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే సంగతి





క్రాష్ బ్యారియర్స్ లేక ప్రమాదకరంగా ఉన్న కంఠేశ్వర్ బైపాస్ రోడ్డు

- కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుపై క్రాష్ బ్యారియర్స్ కరువు
- రహదారి మధ్యలో డివైడర్లూ ఏర్పాటు చేయని వైనం
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: నగర శివారులోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుపై కనీస ఏర్పాట్లు లేకపోవడంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. కంఠేశ్వర్–మాధవనగర్ రోడ్డుపై క్రాష్ బ్యారియర్స్ (రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసే ఇనుప పట్టీలు) లేకపోవడంతో వాహనాలు అదుపుతప్పినప్పుడు రోడ్డు కిందకు పడిపోయే అవకాశం ఉంది. అలాగే రోడ్డుపై డివైడర్లు సైతం లేకపోవడంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డు మధ్యలో డివైడర్ కోసం వదిలేసిన స్థలం

రాత్రివేళ ఇక్కట్లు..

కంఠేశ్వర్–మాధవనగర్ బైపాస్ రోడ్డు ఎత్తులోనే ఉంది. క్రాష్ బ్యారియర్స్ లేకపోవడంతో రాత్రివేళ ఈ రోడ్డుపై భారీ వాహనాలు ప్రయాణించడంతో ప్రమాదం పొంచి ఉంది. బైపాస్‌పై రెండు బ్రిడ్జిలు ఉండగా, వాటి వద్ద ప్రమాద సూచికలు, క్రాష్ బ్యారియర్స్ లేవు. దీంతో వాహనాలు రాత్రివేళలో తెలియకుండా బ్రిడ్జి నుంచి కిందపడిపోయే అవకాశం ఉందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు నాలుగైదు కిలోమీటర్ల మేర ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా ఉంది. బైపాస్ రోడ్డు ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు దాటింది. ప్రస్తుతం మాధవనగర్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు కొనసాగుతుండటంతో బైపాస్‌పై వాహనాల రద్దీ పెరిగింది. ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు, ఆర్మూర్, వరంగల్, కరీంనగర్ వెళ్లే వాహనదారులు, ఇటు హైదరాబాద్ నగరానికి వెళ్లే ప్రయాణికులు బైపాస్ మీదుగనే రాకపోకలు సాగిస్తున్నారు. కానీ రోడ్డుపై భద్రత ఏర్పాట్లు లేకపోవడంతో వాహనదారులు అతి జాగ్రత్తగా వాహనాలు నడపాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి బైపాస్ రోడ్డుపై క్రాష్ బ్యారియర్స్, డివైడర్లు నిర్మించాలని, తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

అధికారులు స్పందించాలి..

కంఠేశ్వర్ బైపాస్ నుంచి రోజూ డిచ్‌పల్లి వైపు పనుల నిమిత్తం వెళుతుంటాను. రాత్రివేళలో ఎదురుగా వస్తున్న భారీ వాహనాల లైట్ల వెలుతురుకు ముందర ఏమీ కనబడక భయంతో నెమ్మదిగా నడుపుతున్నాను. అధికారులు స్పందించి కంఠేశ్వర్ బైపాస్‌పై డివైడర్లు, క్రాష్ బ్యారియర్లు నిర్మించాలి.

– అంగరి చిరంజీవి, నగరవాసి

ప్రతిపాదనలు పంపించాం..

కంఠేశ్వర్ నుంచి మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి వరకు డివైడర్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాం. అసెంబ్లీ ఎన్నికల ముందు నివేదిక పంపించడంతో ప్రభుత్వం మారింది. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే డివైడర్ నిర్మాణం చేపడుతాం.

– మనోహర్, ఆర్‌అండ్‌బీ ఏఈ

క్రాష్ బ్యారియర్స్ ఏర్పాటు చేస్తాం

కంఠేశ్వర్ బైపాస్ రోడ్డుపై నూతనంగా నిర్మించిన వంతెనలకు ఎలాంటి క్రాష్ బ్యారియర్స్ లేవు. దీంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడకుండ నివేదికను రూపొందించి ఉన్నతాధికారులకు పంపిస్తాం. వారినుంచి అనుమతులు రాగానే బ్రిడ్జికి ఇరువైపులా క్రాష్ బ్యారియర్స్ బిగిస్తాం.

– గంగాధర్, ఏఈ

పొలిటికల్ కార్నర్ – ప్రచార పర్వం

మోదీతోనే సుస్థిర పాలన



జక్రాన్‌పల్లి: ప్రధాని మోదీతోనే దేశంలో సుస్థిర పాలన సాధ్యమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేసి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. శ్రీనివాస్‌గౌడ్, కిషన్ నాయక్, మూడ్ మోహన్‌నాయక్, కన్నెపల్లి ప్రసాద్, మల్లారెడ్డి, గంగారెడ్డి, భూమన్న పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



డిచ్‌పల్లి: మండలంలోని ముల్లంగి(బి), ఘన్‌పూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి, కూలీలతో మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జీవన్‌రెడ్డిని భారీ గెలిపించాలని కోరారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి, నర్సయ్య, బూస సుదర్శన్, అంజయ్య, డాక్టర్ షాదుల్లా, గంగారెడ్డి, లింబాద్రి, శ్రీనివాస్ ఉన్నారు.



సిరికొండ: మండలంలోని రావుట్ల, తూంపల్లి, పాకాల, గోప్యనాయక్ తాండల్లో కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. నిజామాబాద్ ఎంపీగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బాకారం రవి, మాన్‌సింగ్, ఎర్రన్న, రాజారెడ్డి, రమేష్, ప్రసాద్, లింగం, మోజీలాల్, సంగ్లు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంతో పాటు తొర్లికొండలో సోమవారం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, నర్సారెడ్డి, వినోద్, ఆర్మూర్ గంగారెడ్డి, వసంత్‌రావు, కంతి అనంత్‌రెడ్డి, చిన్నారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కాట్‌పల్లి గంగారెడ్డి, అంజగౌడ్ పాల్గొన్నారు.



ఖలీల్‌వాడి: నగరంలోని 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీఎమ్మెల్సీ ఆకులలలిత, డాక్టర్ కవితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు ప్రవీణ్ గౌడ్, భక్తవత్సలం, దిగంబర్ పవర్, బలరాం, సుభాష్ జాదవ్, సాయికుమార్, కిరణ్ ఉన్నారు.



ఖలీల్‌వాడి: గాయత్రినగర్ 24వ వార్డులో కాంగ్రెస్ నాయకులు కస్తూరి గంగరాజు, శ్రీకాంత్, గంగాధర్ ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు.

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప, ముదక్‌పల్లి, కంజర్, మోపాల్‌లో ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలందరూ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, నాయకులు ఎల్లోల సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ అనిత ప్రతాప్‌సింగ్, ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, తిరుపతి రెడ్డి, గంగాప్రసాద్, ప్రవీణ్‌రెడ్డి, గంగారెడ్డి, ఎంపీటీసీ రమేష్, సాయిరాం పాల్గొన్నారు.



ఇంటింటికీ బీఆర్‌ఎస్..



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. నాయకులు దీకొండ హరిత శ్రీనివాస్, ఆత్మకూర్ గంగు బాలయ్య, సంజీవ్, పాల్గొన్నారు.



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దులం, కొరట్‌పల్లి, కొరట్‌పల్లితండా గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఓటు వేయాలని కోరారు. నాయకులు దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, ఒడ్డెం నర్సయ్య,నీరడి పద్మారావు, సాయిలు, యూసుఫ్, సుదాం, ఫైజల్‌పాషా, ప్రమోద్, లక్ష్మీనారాయణ, ఆశన్న, సైలాబ్‌రెడ్డి, చంద్రకాంత్ ఉన్నారు.

సంక్షిప్తం

నిన్న బీజేపీలోకి... నేడు బీఆర్‌ఎస్‌లోకి



సిరికొండ: న్యావనంది బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి ఆదివారం ఎంపీ అర్వింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. బీఆర్‌ఎస్ నాయకులు ఆయనను పార్టీలోకి ఆహ్వానించగా, తిరిగి సోమవారం మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరారు. నాయకులు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాజన్న, రమేష్‌రెడ్డి, రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాతలకు సన్మానం



సిరికొండ: మండలంలోని లొంక ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నసత్రానికి సహకరించిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. సభ్యులు బడాల సంతోష్, గంగాధర్, రాజ్‌కుమార్, భూపతిరాజ్, ప్రకాష్, శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

సిరికొండ/ధర్పల్లి: నిజామాబాద్‌లో సోమవారం నిర్వహించిన మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోకు సిరికొండ, ధర్పల్లి మండలాలకు చెందిన బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. పార్టీ నేతలు వారిని ప్రత్యేక వాహనాల్లో జిల్లా కేంద్రానికి తరలించారు.

ఆర్థికసాయం అందజేత



ఇందల్వాయి: గౌరారం గ్రామానికి చెందిన సంపంగి మహేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి సోమవారం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. గోదా స్వామి, సాయిలు, చిన్న గంగారాం, రాజమల్లు, బాలయ్య, ఉన్నారు.

వానరం, గోమాతకు అంత్యక్రియలు



సుభాష్‌నగర్: నగరంలోని గంగస్థాన్ ఫేజ్–1లో వానరం, గాయత్రినగర్‌లో గోమాత మృతిచెందింది. స్థానికులు సమాచారంతో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి ధాత్రిక రమేష్ అక్కడికి చేరుకొని, వాటికి సారంగాపూర్‌లోని శ్రీ గోశాలలో శాస్త్రోత్తంగా అంత్యక్రియలు నిర్వహించారు. గో సేవకులు సాకేత్, మిట్టపల్లి నరేష్ గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

రైతు సమాచారం

నేడు వేసవి దుక్కులపై అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో మంగళవారం 'వేసవి దుక్కులు–ప్రాముఖ్యత' అనే అంశంపై మండల రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

విద్యుత్ భద్రతపై అవగాహన



నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం, ఖానాపూర్, కాలూర్ గ్రామాల్లో రైతులకు సోమవారం విద్యుత్ అధికారులు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యుత్ ఏఈ రమేష్ మాట్లాడుతూ.. పంటపొలాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, తక్షణమే వచ్చి సమస్యను పరిష్కరిస్తామన్నారు. లైన్‌మెన్ కబీర్‌దాస్ రైతులు పాల్గొన్నారు.

గౌడసంఘం అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ పట్టణ గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బొమ్మ మ హేశ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలో సోమవారం రాత్రి గౌడ సంఘం సభ్యులు స ర్వసభ్య సమావేశం నిర్వహించి, పట్టణ అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. అనంతరం మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సత్కరించారు. పృధ్విరాజ్ గౌడ్, సత్యనారాయణగౌ డ్, రమణగౌడ్, గోవర్ధన్‌గౌడ్, రత్నాకర్‌గౌడ్, శేఖర్ గౌడ్, ఖిల్లా గంగాధర్‌గౌడ్, ప్రవీణ్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, దుబ్బ శేఖర్‌గౌడ్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీ వస్తే దేశాన్ని విభజిస్తుంది

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ రూరల్: ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే దేశాన్ని విభజించే కుట్ర జరుగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలం ఖానాపూర్ గ్రామ శివారులోని రైస్‌మిల్ ఫిట్టర్ యూనియన్ కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి 'జీవన్‌రెడ్డి గెలుపు–ఇండియా కూటమి పిలుపు' కార్యక్రమం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో కూడా సీపీఐ కాంగ్రెస్ పార్టీ జత కట్టి ప్రజాక్షేత్రంలో విజయం సాధించిన ఘనత ఉందని గుర్తిచేశారు. గత ఎన్నికల్లో బీజేపీ అమలు కానీ హామీలన్ని ఇచ్చి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా నెరవేరని హామీలతో మళ్లీ గద్దెనెక్కాలని చూస్తున్నారన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, సీపీఐలు రెండు జీవనదులు అని అన్నారు. కమ్యూనిస్టుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసిందని గుర్తు చుశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు అజీజ్ పాషా, భూమయ్య, రాజేశ్వర్, రాములు పాల్గొన్నారు.

నిజాయితీకీ మారుపేరు బీజేపీ

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఉత్తవే
- ఎంపీ అర్వింద్ ధర్మపురి



గుండారం గ్రామంలో మాట్లాడుతున్న అర్వింద్

నిజామాబాద్‌రూరల్: ప్రజలందరూ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించి నిజాయితీకి మారుపేరైన బీజేపీని గెలిపించాలని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మండలంలోని గుండారం గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీలు ఉత్తవేనని, సంవత్సరం తరువాత ఆ పార్టీ కనుమరుగైపోతుందని జోస్యం చెప్పారు. హైదవ సంప్రదాయాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత ప్రధానమంత్రి మోదీకే చెందుతుందన్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలు వారి తల్లిదండ్రులకు ఈనెల 13న కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి ప్రధాని మోదీని బలపర్చాలని కోరారు. తాను ఐదు సంవత్సరాల్లో మచ్చలేని నాయకుడిగా పేరుపొందానని, సేవా కార్యక్రమాలు చేయడానికే బీజేపీ నాయకులు రాజకీయాల్లోకి వస్తారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, అసెంబ్లీ కన్వీనర్ పద్మరెడ్డి, జగన్, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండబోదని, త్వరలోనే కూలిపోవడం ఖాయమని ఎంపీ, బీజేపీ అభ్యర్థి అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. మోపాల్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దేశం, ప్రజల కోసం ప్రధాని నరేంద్రమోదీ 18 గంటలు నిద్రాహారాలు మాని పని చేస్తున్నారని తెలిపారు. రేషన్‌కార్డులు లేనివారికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మూడు నెలల్లో కొత్త కార్డులు ఇప్పిస్తామని హామీనిచ్చారు. చెరుకు ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తామని, వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని, రైల్వేలైన్లు పెంచుతామని, ఇవన్నీ జరగాలంటే మూడోసారి కేంద్రంలో మోదీ ప్రధాని కావాలన్నారు. ప్రజలందరూ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ద్యాప రవి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శశాంక్‌రెడ్డి, నరేందర్, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మోదీపై పూర్తి విశ్వాసం ఉంది

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో జోరుగా ప్రచారం



17వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్: దేశ ప్రజలందరూ బీజేపీ, మోదీపై పూర్తి విశ్వాసంతో ఉన్నారని, మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడం పక్కా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని 17వ డివిజన్‌లో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా అర్వింద్ ధర్మపురిని మరోసారి గెలిపించాలని కోరుతూ ప్ర జలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు కాలనీవాసులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ఇందూరు ఖిల్లా, ఢిల్లీ కోటపై మరోసారి కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. కార్పొరేటర్ మాయావర్ సవిత, రాజు, నాయకులు గద్దం రాజు, రంజిత్, కళ్యాణి, సంతోష్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,700	వెండి (కిలో)	84,500
22 క్యారెట్స్	65,397		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	బాక్(తెలుగు)-10.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.45, 7.50, ప్రసన్న వదనం (తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	బాక్ (తెలుగు) - 1.40, 4.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.35, 7.45, టిల్లు స్క్వేర్(తెలుగు) - 4.30 బాక్ (తెలుగు) - 10.40
స్క్రీన్-2	ది ఫల్ గై (ఇంగ్లీష్) - 11.00, 1.50, 7.20, 10.10, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3 డీ-తెలుగు)-4.40
స్క్రీన్-3	ప్రసన్నవదనం (తెలుగు) - 1.10,4.15, 10.10, శబరి (తెలుగు)-7.20
స్క్రీన్ -4	బాక్(తెలుగు)-1.10, మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)- 4.20, 7.35, 10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)